స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అంతకుముందు అనేక సేవలుచేసిన మేధావులు దేశవికంచించిన క్రైస్తవ విద్యాలయాలలో ఎంతమంది హిందువులు బలవంతంగా క్రైస్తవులుగా మార్చారు? ఎంతమంది మారలేదు?

నూటికి 99 శాతం మాల, మాదిగలుగా వున్న కటిక పేదవారిని క్రైస్తవులనే పేరుతో, షెడ్యూల్డు కులాల జిల్లాలుండి తలరాని అనేకమంది శుద్ధి సంస్థల పేరుతో హిందువులుగా మారుస్తున్న విషయం మనకు తెలియక పోవచ్చు. ఇది బహిరంగ సత్యం మార్చటం కాదు.

ఈ భిక్షను సమర్థించే వారెవరో ప్రజలకు బాగా తెలుసు. మైనారిటీ వారందను పీడించడానికే ఈ భిక్ష ప్రవేశ పెడుతున్నారనే విషయం పందేహం లేదు. ప్రభుత్వం పక్షపాత ధోరణి వ్యవహరిస్తోందనటం కూడా సందేహం లేదు.

ఎస్. పి. భగవాన్ ప్రధాన కార్యదర్శి, శ్రీ ఆంధ్రమాత వంట్ అధ్యక్షులు విజయవాడ క్రైస్తవ యువజన సమితి పీఠారామపురం, విజయవాడ.

ఆంధ్ర కథకుల గురువెవరు?

ఆంధ్రపత్రిక (మే 16) లో శ్రీ పాద సుబ్రహ్మణ్య శాస్త్రి గారి చిన్న కథలపై పరిశోధన చేసి పి.హెచ్.డి. తెచ్చుకున్న కనక్రవవసి కి రాజమండ్రిలో జరిగిన సమ్మాన సభా సందర్భంలో శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి గారిని కథకుల గురువు అని ఒక రన్నట్టు ఎడిది. శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి గారు గొప్ప కథారచయితే కాని ఆంధ్రసాహిత్య కథకుల గురువుగ పరిచయం న్యాయంకాదు. ఆధునిక తెలుగు చిన్న కథలకు ఇద్దుడూ, గురువు గురజాడ అప్పారావే. వారి అలుగుడు చిన్న కథలు (అజీర్ణమాత్రాలు ఒక్కొక్కటే ఇతివృత్త పరిధి (ఎపిక్ స్వీప్ కలవి. పంపన, పోపాన్ని, పాకిబెట్ హార్ట్, చెకోవ్, టాగోరు, ప్రేంచందు వంటి కథనిక రచయితల కవలోకి చెందుతారాయన. ఈ విషయాలు కనక్ ప్రవాసి తన రివిసిలో తడివి వుండవచ్చును. ఆధునికమైన్ చిన్నకథ నోగోల్ భూతుక్క ఒక్కటా (ఇది గోగోలు, ప్రాసిన చిన్న కథ) నుంచీ మొదలైంది రు. అన్నే ఆధునిక కథలు చిన్నకథ

ప్రజల ఆశలు

ఆర్యా, ప్రపంచంలో ఏ సంస్థ గానిండి, ఏ సంఘం గానిండి, ఏ ప్రజ సమితి గానిండి, ఎవ పార్టీ గానిండి ప్రజలకు సేవ చేయటమే కోరి గాని ప్రజలచేత సేవలు పొందడానికి కాదు అన్నది జగమెరిగిన సత్యం.

ప్రజలు కూడా రామరాజ్యం కాక పోయినా రాక్షస పాలన నుండి విముక్తి లభిస్తుందని సంబరం కొద్దీ జనతా పార్టీని ఎన్నుకుని తమ బతుకు నెరవేర్చుకున్నారు.

కాని జనతా నాయకులు చెప్పుచున్నవి ప్రజ మన భావాలకు, ఆశలు, ఆశయాలకు అతీతంగా వ్యవహరిస్తున్నారన్నది నిర్వివాదాంశం. ఒక విధంగా చెప్పాలంటే జనతా పార్టీలో వివిధ భావస్వామ్య ఎకాలు కలయిక. మనో ధైర్యం, ఆత్మ విశ్వాసంతో గాని, 1. స్థిరత్వం. జనతా పార్టీ సరిపడులుంచి లక్షణాలు ఉండక పోవచ్చు. 2. కాంగ్రెసు పార్టీకి లోకువగా లగిసింత మనిషిరం లేకుండ చెయ్యాలి అన్న సిద్ధాంతాల మీద కలిసికట్టుగా పనిచేసి ఆర్థిక వ్యవస్థ లోకోణలో లగిసి మెజారిటీ సీటులు సంపాదించుకు గలగింది అని కూడా చెప్పవచ్చు. 3. కన్న సిద్ధాంతాల పార్టీ ఏ నాటికైనా విడిపోతుంది అని తెలుపుతా.

ఏది యేమైనా 1977 మే 1 వ తేదీన జనతా పార్టీ భగవన్నామ సకలన్ని అంచనంగా విభిన్నమైనటు ప్రకటించారే గాని ఈ నాటి వరకు భిన్నత్వంలో ఏకత్వం కుదిరినట్టు ప్రజలకు కనపడటం లేదు. ప్రజలలో జనతా పార్టీ మీద విశ్వాసం సడలిపోతోంది.

సద్ధి సెందురంగారావు, మొవ్వ (కృష్ణ)

చిత్రపటం

7-6-79 గురువారం

ఈ నెం. 1901 క్రిస్టు సంవత్సరం 17

మేషం: ప్రయాణం చిన్నదో, పెద్దదో చేయక తప్పదు. పెద్దదారు. ఆ ప్రయాణంలో తటస్థం, ఆదాయం కనిపించుతుంది.

వృషభం: కళాకారులు, పత్రిక, సినిమా నటకళలకు సంబంధించిన జాతకులకు లాభం చేకూరేదినం, అనిశ్చితి ఉంది. ధనాగమనం ప్రత్యేకత.

మిథునం: లాభం, సంతోషం, ఆనందం గలదినం శుభకార్యములందు ధన వ్యయం కావచ్చునని వాస్తవమని తెలుపుతుంది.

కర్కాటకం: ముఖ్యగ్రహాసుకూలత వల్ల ప్రజ్ఞాదాయం, ఆనందం, సుఖం, ప్రయాణం చేయవలసి వస్తుంది.

సింహం: ఇదుగు పొడుగు వారితో జేరిపోవి గొడవలు. మనశ్శాంతి లేక పోవటం గమనింపగలుగుతారు.

కన్య: ధనం చేతికందుతుంది. తల్లి వర్గంవారు. ఎవరో ఒకరు ఇంటికి రావటం. శుభ కార్యాలు తన ఉంటుంది, భయములు నులువుగా నెరవేరుతాయి.

తుల: అవకాశాన్ని జారవిడుచుకోకండి. ఆలాటి అవకాశాలున్నాయి. ప్రయత్నించిన పని జరగ సామకూలతమోతుంది.

వృశ్చికం: ప్రయాణంద్వారా కార్యం నెరవేరుతుంది. కొందరికు బంధువుల యిండ్లకు, కొందరకు, వ్యాపార నిమిత్తం ప్రయాణం, ద్రవ్యాదాయం ఉన్నది.

ధనుస్సు: తులసాగా కాలం గడుస్తుంది. కీలకవస్తు సేకరణ ఉంటుంది. సద్దురలో పేరు ప్రతిష్ఠలుంటాయి.

మకరం: ఆరోగ్యం లేదం కనిపించే సూచన ఉన్నది. జాగ్రత్తగా ఉంటం మంచిదిగదా; ధనం చేతికి అవకాశం ఉన్నది.

కుంభం: క్రొత్త విషయాల్లో తలపెట్టుచాలు. లాభదాయకంగా సుగుణ ఒకండ అణిముత్యాల తర్వాతరాసవే.

నర్తకాయి లిరుమలరావు, 14—150 కమలానగరు, అనంతపురం—515001.

అరణ్య కాండ
యామిజోల ఎడ్మిన్ వారి ప్రస్తావిని

19 వ వర్ష

వ హి పత్యామ్యహం ... శే
యః కుర్యాత్ మమ ప్రియం
అనురేషు సహ్రాపాత్రం
మనోన్మదం పాకశాసనమ్ 7
పోసి వాడెవడో అడదానిని విన్న
బాధపెట్టాడు; కానీ నేను నీ అన్నను
ఉన్నానని తెలుసుకోలేక పోయాడు.
దేవతల కందరూ దొర అయిన ఇంద్రుడు
కూడా నా పేరు విన్నా లే హడల్.
అద్యాహం మార్గణై: ప్రాణాన్
అదాస్యే జీవితాంతకై:
పలక్షి శీరమాసక్తం
పక్షి బన్నిద సారసః 8
ఇదిగో చూడు. యీ బాణాలు, ప్రాణాలను తియ్యడానికే వీటికి పదునుగా, యినుడికి మాదు రూపాలివి. మంచ నీళ్లతో కలిసిఉన్న పాలను హంసగారిపట్టు నా యీ బాణాలు వాడి ప్రాణాలను తీసివేస్తాయి:
సహాతస్య మయా సంఖ్యే
కథ సంధ్యత్త పర్మణః
సపేదిం పదిమంత్రత్తం
మేదీ తస్య పాస్యతి 9
నా బలిత శరాలకు చర్యచేలీ, ఆ
యుధాలలోగెలి ఇదుగుపో దారగా కారు
తూన్న ఆ మూర్ఖుని నెత్తురుదమ భూమి
పృష్ఠగా అగేట్టు చేస్తాను చూడు.
తస్య తస్మత్ కాయార్
మాంస ముక్కు ప్రత్యే సంగతా:

స్తాయి పెద్దల పాంగ్యమొయిందుతుంది.

మీనం ప్రయాణం, సంఘ సేవా కార్యాలతో ప్రాధాన్యతుంది. ముఖ్యమైన మిత్రులద్వారా లాభం లభిస్తుంగుతుంది, విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి.

వార్తా కదంబం

మంత్రి శ్రీ దాస్‌గారిచే బోనసు పంపకము

అనంతపురం జిల్లా ఉరవకొండలోని కొత్తపేట చేనేత సహకార ఉత్పత్తి, విక్రయ సంఘంలోని చేనేత సహకారం సభ్యులకు తమ వారాకు అందయిదులో 12వ వంతు 8.33 శాతమను బోనసును నగదు రూపంగా శ్రీ ఆంధ్రప్రదేశ్ చేనేత జవులితాలమాత్యులు శ్రీ పి. దాస్, పాస్టెల్ తరపున ఇటీవల అందజేశారు.

ఈ సందర్భంగా సంఘపు స్వంతభవన ముపకు పేడ నిర్మాణానికి అయిన శంకుస్థాపన చేశారు పార్లమెంటు సభ్యులు శ్రీ డి. పుల్లయ్య అధ్యక్షత వహించారు.

మంత్రి శ్రీ దాస్ ప్రసంగిస్తూ ఇతర చోట్ల బట్టి చూస్తే, కొత్తపేట చేనేత సంఘంలో తయారగిన గుడ్డలు, చీరలు తక్కువగా ఉన్నట్లు కనబడుతోందన్నారు.

పాస్టెల్ అధ్యక్షులు శ్రీ పటా పెద వెంకట స్వామిని ఇతర కార్యవర్గ సభ్యులను శ్రీ దాస్ అభినందించారు.

అనంతపురం శాసన సభ్యులు శ్రీ ఎల్. ఎన్. చౌదరి, మాజీ శాసనసభ్యులు బుక్కిట్ల బస్సు, ఇటువంటి బోనసు పథకాన్ని ఇతర సొసైటీలు అమలుపరిస్తే ఇతర చేనేత పని వారలకు కూడా ఉత్సాహంగా పని చేస్తారని తెలిపారు.

సినిమాల పోకడలపై చర్చ

హైదరాబాదు సవ్య కళాసాగర్ ఆధ్వర్యములో వై. ఎం. సి. ఏ.లో జరిగిన సభలో, ఆధునిక సినీ రంగం గురించి చర్చ జరిగింది. సభకు సవ్య కళాసాగర్ అధ్యక్షులు శ్రీ జి. రామ చంద్రరావు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ తమసంస్థ కార్యక్రమాలు వివరించి నేటి సినిమారంగం అభివృద్ధికి ప్రేక్షకులు ఆలోచన ప్రతిపాదిక అన్నారు. సినీ హీరోల్ల ఉపసంపాదకులు శ్రీ పి. ఎస్.ఆర్. ఆంజనేయశాస్త్రి మాట్లాడుతూ రచయితకంటే తారలకు నేటి సినీరంగంలో ప్రాముఖ్యత పెరిగిపోయింది, తర్వాత సంగీతం సాహసం సంపాదించుకుంది అన్నారు. టీవ్యూల వల్ల సినీ రంగంలో మార్పులు, తేలేమని, నిర్మాతలు ప్రేక్షకుల సమాజ అభివృద్ధి దృష్ట్యా చిత్రాలు తియాలని అన్నారు. శ్రీ పాగంటి ప్రసంగిస్తూ అనేక రకాల చిత్రాలతో పాటు అసభ్య చిత్రాలు ఎక్కువ వ్యాపారం చేసున్నా సమాజ శ్రేయస్సు దృష్టిలో పెట్టుకోవలన్నారు.

అంధ్రభామి ఉపసంపాదకులు శ్రీ బి. ఎస్. వరదవరి మాట్లాడుతూ నిరాయంగా సినిమాలలోని లోపాలు ఎత్తి చూపిస్తే నిర్మాతలు, దర్శకులు బాధపడుతున్నారు.

శ్రీ చక్రవర్తి మాట్లాడుతూ సినీరంగం పరిశ్రమగా కళగా భావించాలని ఉద్బోధించారు.

శ్రీ సుబ్బారావు, రఘుశ్రీ తమ కవితలు వినిపించారు. కార్యదర్శి శ్రీమతి లక్ష్మి సాగర్ వందన సమర్పణ చేశారు.

నవ్యసాహితి సమితి రజతోత్సవాలు

హైదరాబాదు, నవ్య సాహితీ సమితి పాతిక సంవత్సరాల సాహితీ సేవ పూర్తి చేసిన సందర్భంగా 1979 సంవత్సరం రజతోత్సవ సంవత్సరంగా వివిధ కార్యక్రమాల నిర్వహించాలని నిర్ణయించినట్లు ప్రధాన కార్యదర్శి శ్రీ పోతా కూచి సాంబశివరావు ప్రకటించారు. కార్యవర్గ సమావేశానికి అధ్యక్షులు శ్రీ వి. నారాయణరావు అధ్యక్షత వహించారు. ఒక ప్రత్యేక సంచిక సభ్యుల రచనల సంకలనం సభ్యుల గ్రంథాల ముద్రణ, బాల సాహిత్యంపై చర్చ ప్రధాన కార్యక్రమాలు ప్రవేశపెట్టిన కవిసమ్మేళనం జరిపి, కవులను సన్మానించాలని ఆ కార్యక్రమాలు జూన్ నుంచి ప్రారంభంగాగా పని నిర్ణయించారు.

కనకేశ్ కల్చరల్ ఫ్రెండ్స్ క్లబ్ విరాళం

తుపాను బాధితుల సహాయార్థం కనకేశ్‌లోని కల్చరల్ ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు రు. 250లు బ్యాంకు డ్రాఫ్టుద్వారా అనంతపురం జిల్లా కలెక్టరుకు విరాళంగా ఇచ్చారు.

పౌర సన్మానము

అనంతపురం జిల్లాలోని ఉరవకొండ గ్రామ పంచాయితీపరంగా ఇటీవల చేనేత శాఖమంత్రి శ్రీ పి. దామోదరం ఉరవకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో పౌరసన్మానం కావించారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ డి. పుల్లయ్య సన్మాన సభకు అధ్యక్షత వహించారు.

గ్రామ పంచాయితీ తరపున సర్పంచు శ్రీ పాట వెంకటస్వామి వినతి పత్రం సమర్పించారు.

పౌర సన్మాన వినతిపత్రానికి సమాధానమిస్తూ మంత్రి శ్రీ పి. దాస్ ప్రజలు తమ విరాళాలు సేకరిస్తే అప్పుతీరి వెలకట్టడానికి వీలుంటే ఇబ్బంది ఉండదని తెలిపారు.

శ్రీయుతులు జి. అనంతరెడ్డి, శాసన సభ్యులు ధర్మవరం బి. ఎల్. ఎన్. ఎస్. చౌదరి, శాసన సభ్యులు, అనంతపురం బుక్కిట్ల బస్సు, మాజీ శాసన సభ్యులు ఉరవకొండ, ప్రసంగించారు.

ప్రహ్వాష్టా పక్ యువ్వంతి
నిహతస్య మయా రణే 10
యుద్ధంలో నా వాడి కోలలకు తెగి
పడిన ఆ దౌర్భాగ్యుడి మేని మాంసపు
కండలను ఏనుగులు గుమిగూడి మహా
సంధ్యతో వీక్షిస్తాయి తిన్నట్టు చేస్తాను
చూడు.

(సశేషం)

శ్రీదంతా కళ్ళు ఉపన్యాసం ఉరవకొండ

శ్రీదంతా కళ్ళు ఉపన్యాసం ఉరవకొండ వందన సమర్పణ జేశారు.

ఉరవకొండ తాలూకా విద్యుజ్జాతుల సమాజ్యవారు ఒక విశిష్ట సత్కార్యాన్ని సమర్పించారు.

శ్రీ దమ్మ ఫ ఈశ్వరి చేనేత సహకార ఉత్పత్తి, మరియు విక్రయ సంఘమును సందర్శించారు. ఆర్థిక డైరెక్టరు శ్రీ చువ్వా వెంకటస్వామి, సొసైటీ అధ్యక్షులు శ్రీచంద్ర పెద్ద వెంకటేశ్వర్లు ఇతర కార్యవర్గ సభ్యులు మంత్రిగారికి స్వాగత మిచ్చారు.

అనంతపురం పార్లమెంటు సభ్యులు శ్రీ డి. పుల్లయ్య అనంతపురం శాసన సభ్యులు శ్రీ బి. ఎల్. ఎన్. చౌదరి ధర్మవరం శాసన సభ్యులు శ్రీ బి. అనంతరెడ్డి ఉరవకొండ మాజీ శాసనసభ్యులు శ్రీబుక్కిట్ల బస్సు, ఇతర అధికారులు, అనధికారులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నలగొండజిలా మున్నూరు కాపు ప్రథమ మహాసభ

నల్లగొండ పట్టణములో ఈనెల 3వ తేదీన టవున్ హాలులో జిల్లా మున్నూరు కాపు ప్రథమ మహాసభ వైభవంగా జరగింది. ఈ సభకు ప్రతి తాలూకా నుండి అధిక సంఖ్యలో ప్రతినిధులు పాల్గొన్నారు.

సమావేశానికి బోసేరి మార్కెటింగ్ అసోసియేషన్ చైర్మన్ శ్రీ పి. ఎస్. చక్రపాణి ప్రారంభోత్సవం చేశారు.

రాష్ట్ర మున్నూరు కాపు సంఘ అధ్యక్షులు శ్రీ దేవిల రామకృష్ణ అధ్యక్షత వహించారు. డాక్టరు జి. సుందర్ కుల పతాకారోహణము చేశారు. ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ తాకల నరసింహస్వామి స్వాగతం పలికారు.

ప్రతినిధుల సమావేశము మున్నూరు కాపు సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ టంగుటూరి అంజయ్య అధ్యక్షతన జరిగి (15) తీర్మానాలు ఆమోదించారు.

వెంగళర్లి యాదగిరి, శ్రీ అల్లంబాల రెడ్డి, శ్రీ జగన్మోహన్, శ్రీ సుబ్బారి నరసింహులు, శ్రీ దువ్వ విద్యానంద తదితరులు ప్రసంగించారు.

సమావేశం మొదట్లో శ్రీమతి సంగం లక్ష్మీబాయి మృతిపట్ల సంతాపంగా 2 నిముషాలు మౌనం పాటించారు.

వెలుగోడులో బాలికల హాస్టలుకై విజ్ఞప్తి

కర్నూలు జిల్లా ఆత్మకూరు తాలూకా వెలుగోడులో బాలికల వసతి ఏర్పాటు చెయాలని వెలుగోడు పట్టణ యువజన కాంగ్రెసు (ఐ) అధ్యక్షుడు శ్రీ బి. బాబు నప్పు ప్రభుత్వానికి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. మరియు ఘోడు ఉన్న బాలుర పాఠశాలలో సీట్లు పెంచాలని హామీనప్పకోరారు.

రవీంద్ర సమాఖ్య నూతన కార్యవర్గం

హైదరాబాదు శ్రీ రవి సమాఖ్య సాధారణ సమావేశము శ్రీ బి. కృష్ణ రాజు అధ్యక్షతన హైదరాబాదు, అప్పు పూర హోటలులో సమావేశమై ఈ క్రింది వారిని నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు— శ్రీ బి. కృష్ణ రాజు, ఉపాధ్యక్షుడు— డా కరు బి. గణపతిరావు. ప్రధాన కార్యదర్శి శ్రీమతి కె. సత్య ప్రియాదేవి సహకార కార్యదర్శి —శ్రీ ఆర్. ఎస్. ప్రసాదరావు, కోశాధికారి శ్రీ కె. ఎస్.ఆర్. శాస్త్రి ఆర్గనైజింగ్ కార్యదర్శి — శ్రీ జి. ఆర్. అంజయ్య. సాంస్కృతిక కార్యదర్శి శ్రీ వి.వి. చారి.

పలమనేరులో ఆర్.టి.సి. జిల్లా మేనేజర్ కార్యాలయం

పలమనేరులో ఆర్. టి. సి. జిల్లా మేనేజర్ కార్యాలయానికి శాసన సభ్యుడు శ్రీ పి. రత్నం ఆదివారం ప్రారంభోత్సవం జరిపారు. మాజీ శాసన సభ్యుడు శ్రీ యం. యం. రత్నం కూడా తన వారంగా జరిగిన సభలో పాల్గొన్నారు.

పలమనేరు డిపోకు 36 బస్సులకే కాయించ బడినటు చిత్తూరు డిప్యూటీ రీజియనల్ మేనేజరీ శ్రీ ఎం. వి. క్యూపరూకి తెలిపారు. డిపో మేనేజరు శ్రీ యస్. నాగరాజు ప్రారంభంలో అతిథులకు స్వాగతం పలికారు. చిత్తూరు డిపో మేనేజర్ శ్రీ ఎస్. బాల ప్రసాద్ వందన సమర్పణ చేశారు.

(స్వ. వి.)

కాన్వాసేషన్ వాయిదా

జూన్ 6వ తేదీన జరగవలసిన హైదరాబాద్ గాంధీ మెడికల్ కాలేజి మిని కాన్వాకేషన్ వాయిదా వేసినట్లు కాలేజి ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.

రక్తదానానికి విజ్ఞప్తి

నలిగి కుమారి అనే 18 సం. తుమతికి అత్యవసర ప్రతి నిధిక్కా హోటల్ పార్ సరసీ జరుగవలసి ఉన్నదనిలు పోకు "ఒ+వి. ఇ." గ్రూపు రక్తం అవసరమని హైదరాబాద్‌లోని నిజాం ఆర్థో పెడిక్ ఇన్స్టిట్యూట్ సూపరింటెండెంట్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

జూన్ 7వ తేదీ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపు స్వచ్ఛందంగా ఈ గ్రూపు రక్తం దాతల నుంచి స్వీకరింపబడుతుంది.

ముద్దనూరులో సాహితీ సదస్సు

"అభ్యుదయ కవి" పదం ప్రపంచం కన్నం రచయిత సత్యదేవ శ్రీ గాదేటి వినోదం సందర్భంగా నలుపురల ప్రముఖ కవి పండితులు పదిరోజు సదా పరంపరను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా జరిగిన సాహితీ సదస్సుకు అధ్యక్షత వహించి శ్రీ భూమన్నగారి మ ప్రపత్తి ... ధం నిక

సాహిత్యంలోని అభ్యుదయ సాహిత్యప్రక్రియలను గురించి అధ్యక్షులు ప్రసంగించారు. శ్రీ రాచేటి మరో ప్రసంగం కన్నంలోని కవిత్రయ కవితలను గానంచేసి సభను జన రంజకం చేశారు. శ్రీ వీణా రమామణి రాజు తర్వాత శ్రీ శశి, అనుపాటి, ప్రభాకరరెడ్డి, శ్రీపతి ప్రభాకరరాజు, పవన పరమాత్మ తమ స్వీయ కవితలను గానం చేశారు. పద్మశ్రీ మిమిక్రీ కళాకారులు శ్రీ ఎస్.వి. షమీల్ గారి మిమిక్రీ కార్యక్రమం చేయబడినది. శ్రీ నీలపల్లి సత్యనారాయణ వందన సమర్పణతో సభ జయప్రదంగా ముగిసింది.

ప్రతిభగల నటుడు: జె. వి. రమణమూర్తి

తెలుగు చిత్రాలలో పెక్కు దృశ్యాలు బక్కువగా ఉంటున్నాయి. కార్యకర్తలు కనపడి కాకుండా బయటకి తెలియకుండా మంచి కథలు అలాంటి సినిమాలు చూడాలి అనేటి మైనారిటీకి లోపపడుతున్నారు. వయస్సు అయిపోయి సినిమాలు తాము మానేసట్లు భక్తకు వారి గేందేమానని భార్య, భార్యకు తెలియకుండా ఇది భక్త పిల్లు పడుతూంటారు. లాలిత్యం మార్దవం లేకుండా శృంగార దృశ్యాలను నెమ్మదాయిడ్ మీదకు ఎక్కిస్తున్నందువల్ల సమాజంలో నీతి తగ్గి పోతున్నది అన్నాడు. (శ్రీ జె. వి. రమణమూర్తి ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో. ఆయన స్వస్థలం శ్రీకాకుళం. అనుపమవారి వి.ఎల్.ఎ. చిత్రంలో 1957లో

మొదటిసారి ఆయన నటించాడు. తరువాత మూడు దశాబ్దాల జాబితాలోపల ఆయనకు ఉన్నది. "మంచి మనసుకు మంచి రోజులు" "భాగీరాముడ

తాజాగా రాజకీయ పునరేకీకరణ: రామమూర్తి వివరణ

మద్రాసు, జూన్ 6

దేశంలో అభ్యుదయ విధానాలు అమలు చెయుడానికి తాజాగా రాజకీయ శక్తుల పునరేకీకరణ సాధించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు సి. పి. ఐ. (ఎం) నాయకుడు శ్రీ పి. రామమూర్తి ఇక్కడ ఒక పత్రికా గోష్ఠిలో చెప్పారు.

ఈ కొత్తశక్తిలో కాంగ్రెసు, జనతా, పార్టీలు, సి. పి. ఐ. (ఎం) వారు ఉంటారని అయన అన్నారు. సి. పి. ఐ. ప్రస్తుతం ఉన్న సంబంధాలను వదలుకొని బయటకు రాగలిగితే ఆ పార్టీ కూడా ఈ కొత్తశక్తిలో చేరవచ్చునని అయన చెప్పారు.

జనతా పార్టీ విషయంలో జరిగినట్లుగా ఇది ఆసక్తి రాజకీయ పార్టీల కలయికకాదని అయన వివరించారు. తమ అదర్శాల, విధానాల ప్రాతిపదికపై తమ వ్యక్తిత్వం కాపాడుకుంటూ, అనేక అభ్యుదయ విధానాల, జరిగే చర్యల అమలుకు రాజకీయ పునరేకీకరణ జరుగుతుందన్నారు. ప్రజల ఐక్యత, పరస్పర సహకారం పెంపొందించడానికి ఆ విధమైన శక్తి పనిచేయడగలదని శ్రీ రామమూర్తి తెలిపారు.

తమిళనాడు దేబ్బతిన్న ఉలవపంటను పరిశీలించడానికి ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయి సందర్శించినప్పుడు కేంద్ర మంత్రి డి. చెన్నారెడ్డి, తదితరులు కూడా వారి వెంట ఉన్నారు.

"లారీలవల్లనే రోడ్డు ప్రమాదాలు": పోలీసువారి అపోహపై విమర్శ

హైదరాబాదు, జూన్ 6

జంటనగరాలలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా లారీల వల్లనే జరుగుతున్నాయని అందువల్ల ఇటువంటి నగరంలో రోడ్లపై పరిమితి పెట్టడానికి వీల్లేదని పోలీసు ఉన్నతాధికారులు ప్రకటించారు.

రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా లారీల వల్లగాక ఇతర కారణాలవల్ల కూడా సంభవిస్తున్నాయని హైదరాబాదుల పబ్లిక్ సంఘం పోలీసువారి ఉద్దేశ్యాన్ని ఖండిస్తూ పత్రికా ప్రకటన చేసింది. ప్రజలలో రవాణా పరిజ్ఞానం లోపించటం, రోడ్లు సరిగా లేకపోవడం, పోలీసువారు రద్దీని కంట్రోలులో పెట లేకపోవడం— ఈమూడు ముఖ్యమైన కారణాలని ఆ ప్రకటనలో తెలియజేశారు.

పోలీసువారి అపదార్థవల్ల కాలిబాటలను తొలుచుబండ్లు, పిల్లర అమ్యకస్తులు ఆక్రమించడంవల్ల కూడా ప్రమాదాలు జరుగుతున్నాయనిల సంఘంవారు భావిస్తున్నారు. వాస్తవ విషయాలను కప్పిపుచ్చి పోలీసువారు అడపాదడపా రోడ్డు ప్రమాదం సంభవించినప్పుడల్లా లారీవాళ్లపైన పెట ఉంటం ప్రజలను తప్పుతోవలో పెట ప్రకటనలు చెయ్యడం అలవాటయిందని వారంటున్నారు. ఆటోనగర్ అభివృద్ధి చేస్తామని మూడేండ్లు నుంచి అంటున్నారు. దీంతో రోడ్డు నిర్మాణం కాని, మార్కెటులను కాని జంటనగరాల మధ్యభాగంనుండి తరలించడం గాని జరగలేదు. ఆటోకార్మికులు సమీపంలో కార్యాలయం ఏర్పాటులు చెయ్యకుండ లారీలను పట్టుపుట రోడ్లపై నగరంలో పనిచేయడానికి కాపలాంచటం అత్యంత అమానవీయమని సంఘం వారు ప్రకటించారు.

జవులి విషయాల సంఘం ఏర్పాటు

హైదరాబాదు, జూన్ 6

రాష్ట్ర ప్రభుత్వం ఒక జవులి విషయాల సంఘాన్ని కార్మిక కమీషనరు ఛైర్మన్‌గా ఏర్పాటు చేసింది.

సభ్యులు శ్రీయుతులు ఇ. బి. వి. రాఘవయ్య, విజయా స్పిన్నింగ్ మిల్స్ మేనేజింగ్ డైరక్టరు ఎం. పి. చంద్రబాబు (మేనేజరు, కిరి) రఘురాజు (డి.బి.ఆర్.మిల్స్) ఎం. వెంకట్రాయుడు (అక్కమాంబ టెక్స్‌టైల్స్) ఆర్. శ్రీనివాసన్ (సహకార నూనెమిల్లుల సమాఖ్య మేనేజింగ్ డైరక్టరు) వి. ఎంబళి (దక్షిణ ఇండియా మిల్లుల సంఘం న్యాయశాస్త్ర విషయాల అధికారి) ఆర్. ఎస్. భాటియా (హనుమంత టెక్స్‌టైల్స్) ఎ. నారాయణుడు (సిర్వాయి టెక్స్‌టైల్స్) ఇంకా ఎస్. టి. సి. ప్రతినిధి, ఆదాని స్పిన్నింగ్ మిల్స్ ప్రతినిధి వున్నారు. వీరందరూ యజమానుల ప్రతినిధులు.

శ్రీయుతులు జి. సంజీవ రెడ్డి, పి. సాంబశివరాజు, ఎం. నవజ్ఞాన్, వి. గంగాధరరావు, అమోలక్‌రాం, కె. భీమరాజు, శ్రీపతి, కె. పాపయ్యంతప్ప, బి. హెచ్. నాగభూషణం, వీరందరూ సిబ్బంది ప్రతినిధులు.

శ్రీ పెమ్మరాజు వెంకట్రావు ప్రత్యేక ఆహ్వానితులు.

కర్నూలు జిల్లాలో రు. 13 లక్షలతో 18 సంక్షేమ హాస్టల్‌ల నిర్మాణం

కర్నూలు, జూన్ 6:

ఈ సంవత్సరం జిల్లాలో రు. 13 లక్షల వ్యయంతో కొత్తగా 15 సాంఘిక సంక్షేమ హాస్టలు మంజూరు చేయబడుతాయని జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి శ్రీ ఎస్. సుబ్బయ్య ఇక్కడ విలేకరులు సమావేశంలో చెప్పారు. ఇందులో 8 హాస్టలు నంద్యాల, ఎమ్మిగనూరు, కొడుమూరు, కోడూరు, పగిడ్యాల దిన్నె లేక కల్లు, నందికొట్కూరు, పత్తికొండలలో షెడ్యూల్డు కులాల బాలబాలికలకు హాస్టల్లు నిర్మించబడుతాయని ఆయన అన్నారు. ప్రస్తుతం నిర్మాణంలో వున్న 14 హాస్టలులు నవంబరులో పూర్తవుతాయని ఆయన తెలిపారు. ఇందులో 5 షెడ్యూల్డు కులాలవి, మిగతావి వెనుకబడిన వర్గాలకు చెందినవని ఆయన అన్నారు.

ఆర్. టి. సి. ఏర్పాటు చేసిన ప్రత్యేక ఉపాధి పథకం క్రింద పిల్లవాండ్రు లేని యువకులు 112 మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన చెప్పారు. ద్రవ్యాలయంలోని పారిశ్రామిక శిక్షణ కేంద్రంలో తక్కువ వ్యయంతో జీజల్ మెకానిక్ కర్మాగారం ప్రారంభించాలనే ప్రతిపాదన వున్నదని ఆయన వెల్లడించారు. ఈ విషయంలో ఉపాధి విభాగం డైరక్టరుతో సంప్రతిస్తామని ఆయన చెప్పారు. (స్వ. వి.)

పోలీసు సిబ్బంది సంఘం కర్నూలు జిల్లా విభాగం నిర్ణయం

కర్నూలు, జూన్ 6

పోలీసుశాఖ గుమాస్తా సిబ్బందివేతన స్కేలు, ఉద్యోగ పరిస్థితులకు సంబంధించిన సంఘం నిర్దేశికను ప్రభుత్వం 15వ తేదీకల్లా అమలుపరచకపోతే నిరవధిక సమ్మె జరపడానికి ఆంధ్రప్రదేశ్ గుమాస్తా సిబ్బంది సంఘం కర్నూలు జిల్లా విభాగం తీర్మానించింది.

సంఘం నిరవధిక సమ్మె విషయమై తమ సభ్యుల అభిప్రాయాలను తెలుసుకోవడానికి గత శనికారం సాయంత్రం పోరింగు జరిపింది. 15వ తేదీనాటికి తమ కోర్కెలను ఆమోదించకపోతే ప్రభుత్వం గుమాస్తా సిబ్బందికి బదులు ఎక్స్‌టాబ్ సిబ్బందిని వినియోగించి సంఘం కి రింది.

గుజరాత్‌లో పోలీసులంతా పనికి హాజరు

అహ్మదాబాదు, జూన్ 6:

గుజరాత్‌లో పోలీసు సిబ్బంది అంతా ఆందోళన విరమించి పనులకు హాజరుకావడంతో పోలీసు పాలన మామూలు స్థితికి వచ్చింది.

రాష్ట్ర ప్రభుత్వంతో అందోళనకారుల పోలీసువారి ప్రతినిధుల మధ్య ఒప్పందం కుదరడంతో పోలీసులు ఆందోళన విరమించారు.

—:o:—

ఆసుపత్రి గంచి కృపలానీ రాక

న్యూఢిల్లీ, జూలై 6.

ఆచార్య జె. బి. కృపలానీ అఖిలభారత వైద్యశాస్త్ర సదన నుండి విడుదలైనారు. అక్కడి నుండి కారులో ఇంటికి వెళ్లారు.

కొంత కాలంగా ఆయన అఖిల భారత వైద్యశాస్త్ర సదనలో చికిత్స పొందుతున్నారు.

—:o:—

ఇ. సి ఐ ఎల్, ఎన్ ఎఫ్. సి కాంట్రాక్టు బస్సులకు హెచ్చరిక

హైదరాబాదు, జూన్ 6:

ఇ. సి. ఐ. ఎల్, ఎన్. ఎఫ్. సి. వంటి పబ్లిక్ రంగ సంస్థలు వారి సిబ్బంది రాకపోకల నిమిత్తం కాంట్రాక్టు తీసుకొంటున్న ప్రయివేట్ బస్సుల సంఖ్యలో ఎక్కువ వేగంతో నడపడం వల్ల అనేక లోపాలు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆందోళన చెంది ఈ బస్సుల స్పీడు అదుపులో పెట వలసిందిగా పోలీసు కమీషనరు కోరగా, ఆయా సంస్థలను పోలీసువారు ఈ విషయంలో హెచ్చరించారు. పోలీసువారు తగిన చర్యలను తీసుకున్నారు.

గౌరవరంలో 133 ఇళ్లు దగ్ధం: 1 లక్ష అస్తి బుగ్గిపాలు

జగ్గయ్యపేట, జూన్ 6: మొన్నటి రోజున మధ్యాహ్నం 1 గంటకు జగ్గయ్యపేట తాలూకాలోని గౌరవరం గ్రామంలో 133 ఇళ్లు దగ్ధమయ్యాయి. 2 గేదెలు మృతి చెందాయి. ముగ్గురి చేతులకు వల్ల గాయాలు తగిలాయి. మొత్తం మీద ఒక లక్ష 53 వేల 560 రూపాయలని అంచనా. ఈ వార్త తెలిసిన వెంటనే జగ్గయ్యపేట తహసిల్దారు శ్రీ జి. పార్థసారథి డిప్యూటీ తహసిల్దారు శ్రీ ఎ. వాగేశ్వరరావు సిబ్బందితో ప్రమాదస్థలానికి వెళ్లి స్థానిక రైతులు పశువుల మందలతో అగ్నిబాధితులకు భోజన వసతి సౌకర్యాలు గావించారు. నష్టపడిన ప్రతి కుటుంబానికి రు. 150 లు, నగదు మంజూరు చేయనున్నట్లు తహసిల్దారు చెప్పారు.

జగ్గయ్యపేట అగ్నిమాపకదళం ఫైర్ ఆఫీసరు శ్రీ కె. జాన్, సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. (స్వ.వి.)

కడపకు చెందిన ఇద్దరు స్మగ్లర్ అరెస్టు

మద్రాసు, జూన్ 6

రు. 10 వేల విలువచేసే మార్బిల్స్ ఆంపిల్స్‌ను అక్రమంగా రవాణా చేస్తున్నారనే అరోపణపై కడపకు చెందిన ఇద్దరు వ్యక్తులను నగర పోలీసులు అరెస్టు చేశారు. నిషేధింపబడిన మార్బిల్ ఆంపిల్స్‌కు రెండు పెట్టెలలో దాచి బస్సులో ప్రయాణం చేస్తుండగా వారిని పోలీసులు అరెస్టు చేయటం జరిగింది. వారిని 15 రోజులు కస్టడీలో ఉంచ వలసిందిగా నగర మేజిస్ట్రేట్ ఉత్తర్వు ఇచ్చారు.

ఈ జిప్సును బహిష్కరిస్తే

న్యూఢిల్లీ, జూన్ 6

తమిళనాడు విద్యుదుత్పాదనం నిలిపివేస్తే వారంలో జరిగే విద్యుత్ కోతల అదనపు వినియోగదారులకు తాము పనిచేయడం కష్టం అవుతుందని ప్రదాని శ్రీమతి గాంధీ అన్నారు.

ఇజ్రాయిల్ తో శాంతి ఒప్పందం చేసుకున్నంత మాత్రాన తమిళనాడు ఈ ఉద్యమం నుంచి బహిష్కరించడం సమంజసం కాదని ఆయన అన్నారు.

అస్పత్రి నుండి జె. పి. డిస్చార్జి

బొంబాయి, జూన్ 6

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ జస్లోక్ ఆస్పత్రిలో వారంరోజులు ఉన్న తర్వాత మంగళవారం తిరిగి ఇంటికి వెళ్ళారు.

మధుమేహ్యాలకు సంబంధించి ఆయన 1వ తేదీ నాడు ఆస్పత్రిలో చేరారు.

217 సామూహిక బావులకు రూ. 22 లక్షల అభివృద్ధి పథకం

ఆళ్ళగడ్డ, జూన్ 6.

శ్రీ ముత్యాలరెడ్డి వేదనరు పంచాయితీ సమితి పరిధిలో గ్రామాలలో సామూహిక పేద వెనుకబడిన భూమి త్రవ్వకానికి ఉద్దేశించిన పథకంలో 273 బావులున్నాయి. ఇందులో త్రవ్వి మన్ను 217 బావులకు గానుపులుంటే ఇంజిన్లు కొనుటకు అప్పు రూపంగా రూ. 12 లక్షలు యివ్వబడి వున్నారు. పథకపరంగా రూ. 9 లక్షలు యివ్వడమైంది. బావులకు రాతి కట్టడం నిమిత్తం మా. 1 లక్ష క్రింది యివ్వడం జరిగినది, వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని 273 బావులు త్రవ్వకం పనులు పూర్తి కావాలని 217 బావులకు ఆయిల్ ఇంజిన్లు అవసరమని తెలిసింది. ఇంకా 56 బావులకు శంకనుం (ఆయిల్ ఇంజిన్లు) కావలసి వుంది. కర్నూలు జిల్లాలో అన్ని పంచాయితీ సమితి పరిధిలో గ్రామాలలో బావుల త్రవ్వకంలో ఎం. వి. నగరం సమితి గ్రామాలలో అదనంగా బావుల నిర్మాణం జరుగుచున్నదని కర్నూలు జిల్లా కలెక్టరు శ్రీ పాలపాలన్ శుక్రవారం ప్రతి గ్రామం కూడా వెళ్ళి రైతులను పందరించి పనులు త్వరగా పూర్తి చేయిస్తూన్నారు. గ్రామాలలో రవాణా అభివృద్ధికి అత్యవసరమైన రోడ్లనిర్మాణం ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణపు పనులు జరుగుతున్నవని యం. వి. నగరం పంచాయితీ సమితి ఇన్‌చార్జి బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ పక్కిరు రెడ్డి తెలియ పరిచారు.

కాటన్ మార్కెటు జూదరులపై దాడి. ముగురి అరెస్టు

కొత్తగూడెం, జూన్ 6.

గత శుక్రవారం పోలీసులు సానికలడ్జింగ్ హొటల్‌పై దాడిజరిపి కాటన్ మార్కెటు జూదం ఆడుతున్న ముగురిని అరెస్టుచేసి, రూ. 503 నగదు, తదితర వస్తువులు స్వాధీనం చేసుకున్నారు.

మహిళా కార్మికుల పూర్తి నింపు

సింగరేణి కాలరీలు, ధర్మల్ విద్యుత్ కేంద్రం, ఫ్యాక్టరీలు, మిల్లులు, మార్కెటు యార్డులలో పనిచేసే మహిళలు వారి పనుపై పరిష్కారం నిమిత్తం పెద్ద సంఖ్యలో జరిపి కొత్తగూడెం సబ్ కలక్టరుకి వినతిపత్రాన్ని సమర్పించారు. భారత కార్మిక సంఘ కేంద్రం వారి పిలుపు మేరకు ఇక్కడ మహిళలు "కార్మికులు దినం పాటించారు.

ప్రత్యేక పోలీసు శకటం

రాత్రిపూట కొత్తగూడెంలో అడవారి మెడలో బంగారు గొలుసులు దొంగతనంగా కత్తిరించి ఎత్తుకు పోతున్నారు. బీటు కానిస్టేబులు తిరుగుతున్నా గస్తీని మరింత పటిష్టం చెయ్యడానికి ప్రత్యేక పోలీసు శకటం కూడా రాత్రిపూట తిరుగుతుంది.

కర్తకు ఘనసన్మానం

జమ్మలమడుగు, జూన్ 6

జమ్మల మడుగు తాలూకా కర్మలవారి పల్లె వాస్తవ్యులు ప్రస్తుతం చిత్తూరు జిల్లా నగరి జూనియర్ కళాశాల నిత్య అధ్యాపకులైన శ్రీ శ. సి. పుల్లారెడ్డి, కరకంటేశ్వర శతకం రచించి సందుకు సాహిత్య ప్రతి కళానికేతన్ ఆవరణలో సంస్థ అధ్యక్షులు డాక్టర్ యం. సి. సుబ్బారెడ్డి, అధ్యక్షతన అభినందన సభ జరిగింది. శ్రీగడి యూరం వాగరాజ శర్మ ప్రారంభ శ్లోకంతో సభ ప్రారంభమైంది. సభలో సర్వశ్రీ గురప్ప యాదవ్, ఎస్. కమాల్ సాబ్, పి. తిమ్మారెడ్డి ప్రసంగించారు. శ్రీ నీలం శ్రీరాములు రెడ్డి వందన సమర్పణ చేశారు.

రెండవరోజు సాహిత్య యువజన సాహితీ సమాఖ్య వారు నీటి పారుదల శాఖ కార్యాలయావరణలో పంచ అధ్యక్షులు అ. ఆస్థాన్ ఇంజనీరు శ్రీ ఎల్. రంగస్వామి గౌడ్ అధ్యక్షతన శ్రీ కె. సి. పుల్లారెడ్డి గారి సన్మాన సభ జరిగింది. తొలుత శ్రీ యం. సి. హెచ్. రామయ్య ప్రారంభ గీతంతో సభ ప్రారంభమైంది. సభలో సర్వశ్రీ ఆర్. వి. మోహన్‌రావు ఎస్. చంద్రాయుడు, సి. తిమ్మారెడ్డి, భూపాళం సుబ్బారాయుడు, కె. నరసింహులు, ఎస్. కమాల్ పాల్గొన్నారు.

గెరిల్లా స్థావరాలపై రొడీషియా విమానాల దాడి

సాలిస్బరీ, జూన్ 6

జింబాబ్వే రొడీషియన్ విమానాలు, సైన్యం పారుగున గల మొజాంబిక్ లోని జాంబియా వారి గెరిల్లా స్థావరంపై దాడి జరిపాయి. పెక్కుమంది గెరిల్లాలు, మొజాంబిక్ సైనికులు మరణించారు. జింబాబ్వే ఆఫ్రికన్ జాతీయ విమోచన సైన్యంతోలాకు ఒకసరిహద్దుల గీద్దంగీపై శనివారం దాడి జరిగింది.

రొడీషియాలో నల్లవారి ఆధిపత్యం గల ప్రభుత్వం విదేశీ గెరిల్లా స్థావరాలపై దాడి జరిపించడం ఇదే ప్రథమం. వారం రోజులు క్రితమే బిషప్ అబెల్ ముజొరెవా ప్రభుత్వంపై అధిపత్యం స్వీకరించారు. పెక్కుమంది దక్షిణాఫ్రికా వారులు, విమోచన సమితి సైనికులు దాడిలో మరణించారు. అయుధాలు సరికివాలు ధ్వంసం గావించబడ్డాయి. విమానాలు సైన్యం సురక్షితంగా తిరిగి వచ్చాయి.

భారతీయ డాక్టర్లకు అమెరికా సత్కారం

న్యూఢిల్లీ, జూన్ 6 తమ్మండు జరిగిన భారతీయ వృద్ధి విభాగాలకు అమెరికన్ కాలేజ్ ఆఫ్ కార్డియాలజీ అనే వైద్య నిపుణుల సంఘ సంవత్సరపు గౌరవ సభ్యత్వాలకు. (ఫెలోస్) ఎంపిక చేసింది. సంగీతవాద్య నీతికి ఇష్టపడుతూ కార్డియోవాస్క్యులర్ చికిత్సారంగం వీరి పైనుగ్రహాన్ని కలిగించుట మన్నపూట.

ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన ఒక ఉత్సవంలో ఇండియాలోని అమెరికా రాయబారి డాక్టర్ రాబర్ గోహన్ సంతోషిస్తూ ఎంపికైన ఒకరైన డాక్టర్ అమృత్ ఎస్. వర్మకి ఇందుకు సంబంధించిన యోగ్యతాపత్రం బహూకరించారు.

మరి మిగతా పదిమంది డాక్టర్లలో ఆరుగురి దక్షిణ భారత దేశానికి చెందినవారు.

శ్రీ శివలెంక రాధాకృష్ణకు రామానాయుడు అవార్డు

వెల్లూరు, జూన్ 6: 'బిసిన్ రైతు పత్రిక సంపాదకులు స్వర్గీయ వెల్లూరు సెంట్రబాబాయుడు జయంతి సందర్భంగా శ్రీ మల్లెమాల సీతపతి సంస్థపుంచి సమర్పించే రామాబాయుడు అవార్డును ఆంధ్ర పత్రిక సంపాదకులు శ్రీ శివలెంక రాధాకృష్ణ కిస్తే స్వీకరించారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీ ఆర్. ఎల్. రెడ్డి అధ్యక్షత వహించారు.

బిసిన్‌రైతు ఉద్యమంలో పిల్లాల్ల శ్రీ కె. ఎల్. నారాయణరావు అనాటి జమీందారీల నిరంకుశత్వాన్ని గూర్చి ప్రసంగించారు.

జమీందారీ రద్దు చేయడానికి దీక్షబట్టి బిసిన్ రైతుపత్రికను శ్రీ రామాబాయుడు గారు స్థాపించారు. ప్రొఫెసర్ ఎన్. జి. రంగా దీనికి సహాయపడ్డారు. ఆ నాటి జమీందారీ వ్యవస్థకి ఇందిర కమిటీకి సీతపతులు కాంగ్రెసు ఉద్యమంలో చేరి జమీందారీ ఉపసంహరణకి తోడ్పడినట్లారని శ్రీ నారాయణరావు అన్నారు.

తాము, తమ కుటుంబంలోనివారు కూడా బిసిన్‌రైతు పత్రికను చదువుతుంటామని, అందులోని శ్రీరెడ్డి గేయాలు తమను ప్రతేకంగా ఆకర్షించేవని సన్మాన గ్రహీత శ్రీ రాధాకృష్ణ పేర్కొన్నారు.

పెద్ద పత్రికలు పడుతుంటే చాలా కష్టమనీ, ఆ యంత్రంలో సంపాదకీయాలు ఒక చక్రమనీ, తమకందులో 25 సంవత్సరాల అనుభవమున్నదని ఆయన అన్నారు. చిన్న పత్రికలు నడపటం సులభమన్నారు. 'బిసిన్ రైతు పత్రిక ఇంకా బాగా అభివృద్ధికి కావాలని శ్రీ రాధాకృష్ణ ఆశీర్వదించారు.

తొలుత బిసిన్ రైతు సంపాదకులు శ్రీ ఎన్. రామమూర్తి, ఎం. ఎల్. సి. స్వాగతం పలికారు. శ్రీ పి. గోపాలకృష్ణ సన్మానపత్రం సమర్పణ కూడా చేశారు.

పై అవార్డులో భాగంగా రు 500 లను పేద్దలు తుపాను బాధితుల సేవా పథకానికై శ్రీ రాధాకృష్ణ బిసిన్‌రైతు సంపాదకులకు అందించారు.

జూన్ 9 వ తేదీ శనివారం గొప్ప ప్రారంభం!

గాంధి భవన్‌లో ప్రతి రోజు రా. 8.30 గంటలకు.
అడ్వాన్సుబుకింగ్ ప్రతిరోజు ఉ.10 గం.లకు ప్రారంభం. రేట్లు:రు. 10,7,5 మాత్రమే.
మీ సీట్లు త్వరగా బుక్ చేసుకోండి. టిక్కెట్లు ఇంద్రజాలంపతి నాయకుడుపుట్టినవి
నిర్వహణ: ఖ. డ. ఖాన్నా, లోటస్ ఆఫ్ ఇండియా, బొంబాయి.

Khan & Sons



మాస్టర్ ఎన్. విజయ్ ఆనంద్
S/o శ్రీ ఎస్. రవీంద్రనాథ్,
స్టాఫ్ మెంబర్, సేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,
రీజియన్-II, హైదరాబాద్.

రు. 1.00,000-00 లు గెలుకొన్నారు

మాస్టర్ ఎన్. విజయానంద్,
హైదరాబాద్

మాస్టర్ ఎన్. విజయానంద్ S/o ఎన్. రవీంద్రనాథ్, స్టాఫ్ మెంబర్ ఆఫ్ సేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజియన్-II, హైదరాబాదు కేవలం రు.160 మాత్రమే వెచ్చించి పొందినదాలు రు.20 వంతున 1978 ఆగస్టు నుండి వెల్లించి రు. 1,00,000 లను 7 వ 1979 వ కటాక్ (ఒరిస్సా)లో జరిగిన డ్రాలో నెం. 04473 నెంబరు సేవ్ అండ్ ఫ్రీ ద్వారా పద్మావతి గ్రూపులో గెలుపొందారు.

అతనికి అతని కుటుంబ సభ్యులకు హార్దిక అభినందనలు తెలియజేస్తున్నాము.

మీరుకూడ గుజరాత్ సేవింగ్స్ పథకములలో చేరి గెలుపొందవచ్చును.

మీకు సమీపంలోని బ్రాంచు / బ్రాంచిలలో సంప్రదించండి లేదా వ్రాయండి.
గుజరాత్ సేవింగ్స్‌చే ప్రజల ప్రయోజనార్థం జారీ చేయబడినది.

గుజరాత్ సేవింగ్స్
H.O. 518, కల్బాదేవి రోడ్, బొంబాయి.400002
ఫోన్: 310605 310533,

భారతదేశమంతటా బ్రాంచులు గలవు.

భూదేవి గ్రూపు తప్ప మిగతా అన్ని గ్రూపులు మే 1978 నెల డ్రాలను 7 జూన్ 1979న కామారెడ్డి (అం.వ.)లో తీయబడును.



విజయ్ ఎరువులను గురించిన వివరాలకు సంప్రదించండి:
ఆంధ్రప్రదేశ్‌లో డిస్ట్రిబ్యూటర్లు

AGRIMS
ఎ. పి. స్టేట్ అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్
హైదరాబాదు-500 004

పిల్లలాగానే పైరు కూడా ఏవుగా పెరగాలంటే పుష్టికరమైన ఆహారం ఇవ్వాలి. అందుకై సత్రజని, భాస్వరం పోటాష్‌లను అవసరమైనంతగా పైరుకు వేయాలి. విజయ్ కాంప్లెక్స్ ఎరువుల్లో ఈ మూడు ముఖ్య పోషక పదార్థాలు సరియైన పాళ్లలోవున్నాయి. మీ భూముల, వంటల అవసరాన్ని గుర్తించి మద్రాస్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ వారు తయారు చేసిన కాంప్లెక్స్ ఎరువులే విజయ్ 17-17-17. విజయ్ 14-28-14. విజయ్ 24-24-0.

amchangos/79

ఊరగాయలకు అమూల్యమైన నూనెలు

అగ్రమార్కు కాబడిన

A. S. బ్రాండ్ పప్పు నూనె

మేస్సన్ బ్రాండ్ నువ్వుల నూనె

★ ఊరగాయలకు పెట్టదగినవియు, ★ బూజు పట్టనివియు,

దాలాలాలకు విల్వ యుండును. ★ అమితముగ రుచిని గలుగజేయును.

16, 4, 2 తూకపు డబ్బాలలో పేకింగ్ చేయబడుచున్నవి.

ఇండియన్ గవర్నమెంటువారి అగ్‌మార్క్ కలిగిన గమనించి కొనుడు.

దిపోలు : 6. ఆర్కే స్ట్రీట్, తెనాలి, ఫోన్ 150.

1—5—166, రాజా నూదలియార్ స్ట్రీట్,

కలాసీగూడ, సికింద్రాబాద్ ఫోన్ 76160.

బళ్ళారి, గుంతకల్ విజయవాడ, బంగ్లూరు, మద్రాసు, నంద్యాల,

బరంపురం కాంకరు, షెడ్పూర్ రాయపూర్‌లలో మా విజిటింగ్ కారులు.

Manufacturers స్థాపితము 1910.

అంబటి సుబ్బన్న & కో., సామర్లకోట

ఇండియాలోనే పెద్ద జీడి మామిడి తోటలు కలిగిన సంస్థ.



నేడే

ఈ బుధవారం కంద్రములలో

ఉదయం ఆటతో ప్రారంభం

విజయవాడ	–	శ్రీ సరస్వతి పిక్చర్ పాలస్
గుంటూరు	–	శేషమహల్
విశాఖపట్నము	–	రామకృష్ణా థియేటర్
కాకినాడ	–	లక్ష్మీ టాకీస్
పాలకొల్లు	–	గజలక్ష్మి టాకీస్
అనంతపూర్	–	శ్రీ వెంకటేశ్వర డీలక్స్
హైదరాబాద్	–	కమల్ టాకీస్
హైదరాబాద్	–	వెంకటేష్ [ఏ.సి]

(ఉదయం ఆటలు)

జహీరాబాదులో జూలైనుండి పాలీటెక్నిక్ ప్రారంభం

సిద్దిపేట, జూన్ 6

మెదక్ జిల్లా జహీరాబాద్ పట్టణంలో జూలై 79 నుండి పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటవుతుందని రాష్ట్ర సాంకేతికమంత్రి శ్రీ టి. పి. యాగ్రీవారి సిద్దిపేటలో మెదక్ సాంస్కృతిక క్రీడోత్సవాలను సాంస్కృతిక ఉత్సవ పోటీల ఆవరణలో ప్రారంభోత్సవం చేస్తూ వెల్లడించారు. మెదక్ జిల్లా యువజన కేంద్రం వారు యువజన వారోత్సవాల సందర్భంగా క్రీడోత్సవాలను ఏర్పాటు చేశారు. శ్రీ టి. పి. యాగ్రీవారి క్రికెట్ బంతిపట్టి ఆటను ప్రారంభించారు. 7వ తరగతి నుండి ఇండస్ట్రియల్ ట్రేనింగ్ కోర్సులు ప్రవేశపెట్టనికి రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని తెలిపారు.

మెదక్ జిల్లా కలెక్టర్ శ్రీ టి. యస్. యస్. స్వామి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

సిద్దిపేట నియోజక వర్గానికి అధ్యక్షులు శ్రీ ఎం. వెంకట గోపాల్ రెడ్డి గ్రామాలలో ఉండే యువతీ క్లబ్‌లకు నిధులు లేక సక్రమంగా పనిచేయలేక పోతున్నవని తెలిపారు. సిద్దిపేటలో సాంస్కృతిక కళాశాలను స్థాపించవలసిందిగా మంత్రిగారికి కోరారు.

యువజన సమన్వయాధికారి శ్రీ పి. వసుదేవరావు అతిథులకు స్వాగతం పలుకుతూ జిల్లా యువజన కేంద్రం నిర్వహించే కార్యక్రమాలను వివరించారు.

సిద్దిపేటలో పెట్రోలు కొరత

సిద్దిపేటలో పెట్రోలుకు రోజు తీవ్రంగా యుండటం వలన వాహనాలు చాలవరకు నిలిచి పోయినవి. రూ. 15లకు ఒక లీటర్ పెట్రోలు బ్లాక్ మార్కెట్‌లో అమ్ముతున్నారని ప్రజలు సుదూర ప్రాంతాల నుండి యజమానులు తరలివస్తున్నారు. పెట్రోలు సరఫరాకు తగిన చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వమునకు విజ్ఞప్తి చేశారు. బ్లాక్ మార్కెట్‌ను అరికట్టవలసిందిగా కోరారు.

ఇల్లు చల్లగా వుండాలంటే

రూర్కీ, యు. పి. జూన్ 6.

భవనాలలో వాతావరణం చల్లగా వుండడానికి లోపల ఒక కొత్తపద్ధతిని కేంద్ర భవన నిర్మాణ పరిశోధన సంస్థ డైరెక్టర్ ప్రొఫెసర్ దినేష్ మోహన్ రూపొందించారు. వేసవిలో ఇళ్ళలో వాతావరణం వేడెక్కకుండ ఇది చక్కగా ఉపయోగిస్తుందని రుజువైంది.

వేసవికాలంలో ఇళ్ళ కప్పుపై ఖాళీ సిమెంటు గోతాలను పరుస్తారు. ఇక్కడ సాయిలో రీతిలో వాటిపై నీళ్ళు చల్లే స్ప్రేయర్‌లను ఏర్పాటు చేస్తారు.

చదరపు మీటరుకు రు. 5.50 చొప్పున ఇందుకు పెట్టుబడి అవసరమని నెలకు చదరపు మీటరుకు పది పైసలు చొప్పున అతర్వాత ఖర్చవుతుందని ప్రొఫెసర్ మోహన్ చెప్పారు.

హరిద్వార్‌లోని భారతీ పేపర్ ఎలెక్ట్రికల్స్ సంస్థకు చెందిన పెద్ద పెద్ద భవనాల్లో ఈ పద్ధతి ప్రవేశపెట్టారు కూడా.

మతస్వేచ్ఛ బిలుకు ముస్లింలీగ్ ఆక్షేపణ

బొంబాయి, జూన్ 6

అఖిలభారత ముస్లింలీగ్ ఇక్కడ సమావేశమై పార్లమెంటులో శ్రీ డి. పి. త్యాగి ప్రవేశపెట్టిన మతస్వేచ్ఛ బిల్లుకు నారాజీ వ్యక్తమైన ఆక్షేపణ తెలియజేశారు. దేశంలో సరిగా మూలనుండి అనేక మంది ప్రతినిధులు పాల్గొనారు.

బస్సు సౌకర్యాలు: రిటైర్డ్ ఉద్యోగుల సంఘం విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 6

ప్రభుత్వ ఉద్యోగులకు తమ కార్యాలయాలకు వివిధ ప్రాంతాల నుండి నెలదానికి అవసరమైన రవాణా సౌకర్యాలను కల్పిస్తామని ప్రభుత్వం ఏమీ ఇచ్చినప్పటికీ రోడ్ రవాణా సంస్థ అవసరమైన ఏర్పాటు చేయలేకపోయిందని ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ ఉద్యోగుల సంఘం తెలియజేసింది.

అబిడ్స్‌నుండి సికింద్రాబాద్ స్టేషన్‌కు ఈనెల 4వ తేదీ మధ్యాహ్నం 2—15 నుండి 2—45 గంటల వరకు, నాంపల్లి నుండి మనికొండకు 2—15 నుండి 3.30 గంటల వరకు, నాంపల్లి నుండి ఆర్.టి.సి క్రాస్ రోడ్స్‌కు 2—15 నుండి 3—15 గంటల వరకు బస్సులు లేవని ఈ సంఘం ప్రధాన కార్యదర్శి పి. సూర్యనారాయణ రావు ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

తక్కువ వేతనం పొందుతున్న ప్రభుత్వ ఉద్యోగులు సోమవారంనాడు అనేక కష్టాలకు గురై నారి నివాసాలకు సాయంత్రం 4.00—4—30 గంటలమధ్య చేరగలరని ఆ సంఘం తెలిపింది.

ఈ ఇబ్బందులను తొలగించవలసిందిగా ముఖ్యమంత్రి రోడ్ రవాణా సంస్థను ఆదేశించాలని, రెవిన్యూ కార్యాలయాల పని వేళలు ఎట్టి అసంతృప్తి పెరిగే అవకాశం ఉందని ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

రాష్ట్రీయ కెమికల్స్ సంస్థ ప్రగతి

హైదరాబాద్, జూన్ 6

రాష్ట్రీయ కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ ఎన్నో విజయాలు సాధించింది. తక్కువ కాలంలో పెక్కు రంగాలలో పురోగతి సాధించింది. 1978 నూర్పిలో ఇది ఏర్పాటయింది.

1978—79లో 124 వేల టన్నుల నత్రజని 66 వేల టన్నుల పి. 205,40 వేల టన్నుల కె. 20 ఉత్పత్తి చేసింది. అన్ని ఉత్పత్తులలోనూ లక్ష్యాలను మించింది.

తాల్ ప్రాజెక్టు అమలులో పని కారణం భించలేదు. 8,50 ఎకరాల స్థలంలో ఈ ప్రాజెక్టు వున్నది. దీనికయ్యే మొత్తం ఖర్చు రు. 570 కోట్లు. ఆర్. సి. ఎఫ్. వరువులకు పెద్ద మార్కెట్టు మన రాష్ట్ర, యు. పి. పశ్చిమబెంగాల్, కర్నాటక, గుజరాత్, ఆంధ్రప్రదేశ్‌లలో లభించాయి. రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలలో కూడా పాలుపంచుకుంటూ జనహిత పథకాలకు తోడ్పడుతున్న సంస్థ ఇది. మార్కెటింగ్ డివిజన్ ఇందుకు కృషి చేస్తున్నది.

కాలుష్య నివారణ, ద్రవ పదార్థాల ఉత్పత్తి, ఉత్పాదక పథకాలు, పరిశోధన, ఈ సంస్థ ఇతర కార్యకలాపాలు.

అధికారంలో ఏ పార్టీ ఎక్కువ కాలం ఉండగాడు: మురార్జీ

న్యూఢిల్లీ, జూన్ 6

ఏ పార్టీ ఎక్కువ కాలం అధికారంలో వుండరాదని ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ అన్నారు. అలా జరిగితే అధికారం తలకెక్కి తుందని అయన సాధ్యప్రాచ్య వార్తా సంస్థ (ఎ పి) కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిపక్షాల పాత్ర గురించి ప్రశ్నించగా పాలకపక్షానికి ఎంత ప్రాముఖ్యమైన పాత్ర వుందో ప్రతిపక్షానికి అంతే ప్రాముఖ్యమైన పాత్ర వున్నదని, ఎన్నికల్లో పాలకపక్షం మారి ప్రతిపక్ష పాలకపక్షం అయ్యే అవకాశం వున్నదని, అందుకే వారికి సమానమైన గౌరవాన్ని ఇస్తామని అయన అన్నారు.

దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన కాంగ్రెస్ పార్టీ గురించి మీ అభిప్రాయం ఏమిటి అని ప్రశ్నించగా 'నేను ఆ పార్టీ వాడినే. కానీ ఆ కాంగ్రెస్ అద్భుతమైంది' అని అయన అన్నారు.

శ్రీమతి గాంధీని కాంగ్రెస్ నించి తొలగించినప్పటికీ ఆమె అధికారంలో వున్నందువల్ల తమలో అసలు కాంగ్రెస్ అని చెప్పుకునేవారని శ్రీ దేశాయ్ అన్నారు.

కేరళలో సమ్మె! పౌరజీవనం స్తంభన

త్రివేండ్రం, జూన్ 6

కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం సార్వత్రిక సమ్మె జరగడంతో కేరళలో మంగళవారంనాడు పౌరజీవనం దాదాపు పూర్తిగా స్తంభించి పోయింది.

ఎటువంటి అవాంఛనీయ సంఘటనలూ లేకుండా సమ్మె ప్రశాంతంగా జరిగింది.

పారిశ్రామిక, వ్యవసాయ కార్మికులు, ప్రభుత్వ, వాణిజ్య బ్యాంకుల సిబ్బంది, జీవిత బీమా సంస్థ ఉద్యోగులు సాధారణ సమ్మెలో పాల్గొన్నట్లు సమ్మె నిర్వాహకులు తెలియజేశారు.

ప్రభుత్వ, ప్రైవేట్ బస్సులు, టాక్సీల ఆటోరిక్షాలు నడవలేదు. చాలా ప్రాంతాలలో దుకాణాలు, హోటళ్ళు, మార్కెట్టు, వ్యాపార సంస్థలు కూడా మూసివేశారు.

ఇరాన్‌లో మరో ముగురికి ఉరిశిక్ష అమలు

టెహరాన్, జూన్ 6

మరో ముగ్గురిని ఉరి తీసిన ప్రభుత్వం నేడు ఉరితీసింది. ఈ ప్రభుత్వంతో చెలులు కలిపి, ప్రజలపై జరిపిన హింసాకాండలో పాల్గొన్నందుకు విధించిన న్యాయ సంస్థల తీర్పుకు ఇదివరకే మరణశిక్ష విధించింది. తీర్పుల పాటు మరణశిక్షకు గురైన నేరస్థుడు ఆత్మహత్య చేసుకుని మరణించాడు.

దీనితో విప్లవ ప్రభుత్వంచేత ఉరిశిక్షకు గురైనవారి సంఖ్య 303కు చేరింది.





Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29, Editor : S. Radhakrishna. Phones : 36992, 35867.